కోరిక తీరే వేళ

రాణి మాలిని

గులాబీరేకుల సౌకుమార్యం – జాజిమొక్కల లావణ్యం కలబోస్తే ఆమె సునీత

సునీత వయస్సు పదిహేడు సంవత్సరాలు ఇంటర్ రెండుసార్లు డింకీలు కొట్టేసి ఆపైన శ్రమపడటం ఇంట్లో వాళ్ళని ఇబ్బంది పెట్టటం ఇష్టం లేక ఎంచక్కా చదువుకు గుడ్‌భై కొట్టేసి తనకెంతో ఇష్టమైన కథలు నవలలు చదవటంలో లీనమైపోయింది

హఠాత్తుగా సునీత మనసులో కథ రాయాలన్న కోరిక కలిగింది దొరికిన పుస్తకమల్లా చదివేస్తూ అందరినీ నవ్విస్తూ – ఉడికిస్తూ ఉషారుగా తిరిగే ఆ అమ్మాయి తీగ తెగిన వీణలా మూగబోయింది

తమ్ముళ్ళు – చెలెళ్ళు "అక్కా" అంటూ దగ్గర చేరినా విసుక్కోసాగింది ఎన్నడూ లేనిది అస్థిమితంగా ఫీలవుతూ ఒంటరిగా గడపసాగింది

తన చుట్టూ ఏం జరుగుతుందో గ్రహించే స్థితిలో లేదు సునీత మనసు

పెద్దలు చూశారు అమ్మాయి పరిస్థితి గమనించి గాభరా చెందారు పెళ్ళి చేసేస్తే తిక్క తిన్నగా వస్తుందనుకున్నారు గుసగుసలాడారు హడావిడి పడ్డారు ఫలితం వెంటనే పెళ్ళికొడుకు కోసం వల వేసి గాలించారు వాళ్ళు వేసిన ఎరకి ఓ అందగాడు – బుద్ధిమంతుడైన యువకుడు చిక్కాడు పెళ్ళి చూపులు ఏర్పాటు చేశారు

విషయం విన్న సునీత నివ్వెరపడింది 'ఇన్ని రోజులుగా లేనిది ఇంతలో నే ఏమిటీ హడావిడి? పెళ్ళి చేసే దాకా ఈ పెద్దవాళ్ళకి నిద్ర పట్టదేమో!' మనసులో నే విసుక్కుంది

పెళ్ళి చూపులు జరిగాయి పిల్ల నచ్చింది పిల్ల తండ్రి ఇచ్చే కట్నమూ నచ్చిందేమో'వెంటనే సునీత పెళ్ళి నిశ్చయమయింది 'ఇప్పుడే పెళ్ళేమిటి?' అని గొణిగిన సునీత, చూపుల తరువాత తన నిర్ణయాన్ని మార్చుకుని పెళ్ళి గురించి – కాబోయే వరుడి గురించి యోచన చేస్తూ మధుర స్వప్నాలలో తేలిపోసాగింది

పెళ్ళి జరిగిపోయింది పెద్దలు తేలిగ్గా గాలి పీల్చుకున్నారు కొండంత బరువు గుండెల మీద నుంచి దిగిపోయినట్టు

భర్తతో షికార్లు– సినిమాలు ఆ తరువాత ముచ్చటైన కబుర్ల కాలక్షేపం చిలిపి తగాదాలతో సంవత్సరం గడిపేసింది సునీత

తాత్కాలికంగా నిద్రించిన సునీత మనసులోని కోరిక తిరిగి నిద్ర లేచింది

ఏదో ఆరాటం – తపన మనసుని స్థిమితంగా ఉండనివ్వటం లేదు ఏమైనా సరే తన మనసులోని భావాలకి అక్షరరూపం ఇవ్వాలి అనుకుంటూండగానే రోజులు దొర్లిపోతున్నాయి

కర్తవ్య నిర్వహణలో మునిగి తేలుతున్నా ఏకాగ్రత చూపలేకపోతుంది

మధ్యాహ్నం భోజనం ముగించి నిద్రపోయే కార్యక్రమం వాయిదా వేసుకుని 'ఏమయినా సరే ఈ రోజు కథ రాసి తీరాలి!' అని తనలో తనే ప్రతిజ్ఞ చేసుకునే సమయంలో అత్తగారి కేక సుడిగాలిలా దూసుకు వచ్చి ఆమె తీర్మానాన్ని గాలిలో కలిపేసింది

అమ్మాయ్! నిద్ర పట్టటం లేదు బ్రహ్మంగారి చరిత్ర రెండు పేజీలు చదివి వినిపించవే!'

ఆవేదనని అణగద్రొక్కి తప్పనిసరిగా పెదవులపై చిరునవ్వుతో పుస్తకం తెరచి కూర్చుంది సునీత

పేపరు వెయిట్ కింద రెపరెపలాడుతున్న తెల్లని కాగితాలు ఆమె మనసులోని ఆశ నిరాశల్లా ఉన్నాయి

అత్తగారికి కాలజ్ఞానం చదివి వినిపించి తేలిగ్గా నిట్టూర్చేంతలో గాలితో పాటు రివ్వున దూసుకు వచ్చింది మామగారి పిలుపు సునీతా! అంటూ

ముందు గది దాటి వరండాలోకి వెళ్ళింది కోడలిని చూసి – "ఈ రోజు పేపరు చదవలేదమ్మా? ఏదో పెద్దవాణ్ణి చూపు ఆనక నిన్ను ఇబ్బంది పెట్టాల్సి వస్తుంది ఎప్పుడూ మంచంలో పడి ఉండలేక ప్రాణం గిలగిలలాడుతుంది " రిటైర్ అయ్యి ఇంట్లో ఉన్న ఆయన మధ్య మధ్య తను ఉద్యోగం చేసే రోజుల్లో కబుర్లు చెబుతూ పేపరు వింటారు

అంత పెద్దాయన పేపరు వినాలన్న కోరికతో తనని అర్థించే సరికి సునీత మనసు ద్రవించిపోయింది మర్చిపోయాను మామగారూ! అంటూ ముఖ్యమైన వార్తలు చదివి వినిపించింది

మన పనులు పూర్తికాలేదని కాలం ఆగదుగా!

కాఫీల టైము అయ్యేది అవి పూర్తిచేసి పని మనిషికి అంట్లు వేసి చిన్న చిన్న పనులు చేసేసరికి సాయంత్రం అయ్యేది వంటపని ముగించి కలం తాకబోయేంతలో మా వదిన బంగారు తల్లి బొమ్మలు వేయటంలో ఆమె తర్వాతే ఎవరయినా! కాని చిత్రకారిణి అవ్వాలన్న కోరిక మా వదినలో లేకపోబట్టి పెన్సిల్ పుచ్చుకోవటం చేతకాని దద్దమ్మలు కూడా ప్రసిద్ధులై పోతున్నారు' అంటూ ఆడపడుచు కాంతి ప్రవేశించింది

"ఆపవోయ్ నీ కోతలు నీ పనేమిటో చెప్పు అంటూ నవ్వుతూ ఆమె నోరు మూయించి మరదలు అడిగిన పని పూర్తి చేస్తుంది

భర్తకి ఆఫీసునుంచి రాగానే టీ త్రాగటం అలవాటని టీ పెట్టి ఫ్లాస్కులో పోసి తన స్నానం ముగించి తీరుబడిగా జడ అల్లుకుంటూ కూర్చుంది సునీత

ఇంతలో రానే వచ్చాడు ఆమె మరిది మనోజ్ కుమార్ సీనియర్ ఇంటర్ చదువు తున్నాడతను కాంతి జూనియర్ ఇంటర్ చదువుతూంది ఇద్దరికీ ఒక్కమాటలో కూడా అభిప్రాయాలు కలవ్వు

'ప్లీజ్ వదినా కాసేపు షటిల్ ఆడవూ ! ప్లీజ్ ప్రాక్టీసు లేకపోతె ఫ్రెండ్స్ దగ్గర షేమ్ అవుతాను అంటూ బ్రతిమాలసాగాడు

ప్రాక్టీసు చేస్తే ఈయనగారు అంతర్జాతీయ క్రీడా కారుడు అయిపోతాడు కామోసు' కిసుక్కున నవ్వింది కాంతి

బ్యాటు పుచ్చుకుని చెల్లెలి మీదకు వెళ్ళాడు మనోజ్ తంతాను అంటూ

సునీత ఇద్దరినీ విడతీసి ఆటలోకి దిగింది

ఇంటి ముందు ఉన్న ఖాళీ స్థలంలో కొర్టుగిసి నెట్ కట్టాడు మనోజ్ అప్పటికే

రెండు ఆటలు పూర్తయ్యాయి రెండు సార్లు సునీత ఓడిపోయింది సమయం ఏడుగంట లయింది సరిగ్గా అప్పుడు వచ్చాడు ఆ ఇంటి కుటుంబ సభ్యులలో ముఖ్యుడు సునీత మానస చోరుడు మదన్ మోహన్

తెల్లని గ్లాస్కోచీర చుట్టూ నల్లని బొర్డర్, నుదుట దోసగింజ ఆకారంలో దిద్దిన నలుపు సింగార్ తిలకం గిరజాలు తిరిగిన నల్లని కురుల్లో విరిసిన మల్లెలు మెడలో మెరుస్తున్న నల్ల పూసలు చేతిలో బ్యాటు నుదుట ముత్యాల్లా నిలచిన స్వేదబిందువులు పెదవులపై చిరునవ్వుతో అపరంజి బొమ్మలా ఉన్న సునీతని తమకంగా చూడసాగాడు మదన్ మోహన్

లోనికి పదండి టీ తీసుకుని స్నానం చేద్దురు అంటూ బ్యాటు వదిలేసి అన్న వెంట వెళుతున్న వదిన వైపు నిరుత్సాహంగా చూశాడు మనోజ్

భోజనాలు ముగించి వంటగది సర్ది పడక చేరే సరికి పదయింది సునీతకు

కాంతి– మనోజ్ చదువుకుంటున్నారు అత్తమామలు నిద్రపోతున్నారు

సునీత గదిలోకి వచ్చేసరికి మదన్ ఉదయం పేపరు చూస్తున్నాడు దిండ్లు గోడకానించి వాలుగా పడుకుని సునీత కూడా మంచం మీదకూర్చుని పిక్క్లి తీసి పేజీలు తిప్పసాగింది పేపరు మడిచి పక్కన పడేసి–

ఏమిటోయ్ మౌనంగా ఉన్నావ్? కాసేపు ఏమైనా కబుర్లు చెప్పు అన్నాడు

"చెప్పుకోదగ్గ కబుర్లేం లేవు'' పేజీలు తిప్పుతూ జవాబిచ్చింది

ఓసెకను ఆమె వైపు పరిశీలనగా చూసి "ఏది' ఆ వీక్లీ ఇలాఇవ్వు'' అని అడిగి తీసుకుని దిండుకింద దాచేసి చిలిపి నవ్వు విసిరాడు మదన్

"ఏమిటండి" విరుకోపంగా చూసింది సునీత

'లేకపోతే ఏమిటండి'' సునీత ననుకరించి అని చిన్నగా తలపై మొట్టి "నేను ఆఫీసులో ఉన్నప్పుడు చదువు కోవోయ్ పుస్తకాలు నేను ఎదురుగా ఉండగా పుస్తకాలతో పనేమిటి నీకు' కనుబొమలెగరేస్తూ కొంటిగా నవ్వాడు

"ఏం చెయ్య మంటారు" బుగ్గపై వేలుంచుకుని మెల్లగా అడిగింది

'నన్ను చూడవోయ్ అంటూ దగ్గరకు తీసుకుని తల నిమురుతూ

"ఏమిటీ రోజు డల్‌గా ఉన్నావు?' లాలనగా అడిగాడు మదన్

బాగానే ఉన్నాను దబాయించింది సునీత

పది నిముషాల అనంతరం మదన్ కళ్ళు మూసుకుని పడుకున్నాడు

సునీత చప్పుడు కాకుండా లేచింది టేబిల్ ల్యాంప్ వేసి నిశ్శబ్ధంగా పేపర్ను తీ సింది పెన్ను కాప్ తీసి ఓం" అని వ్రాసిందో లేదో- పక్కన భార్య పడుకున్న జాడ లేక ఏమైందా అని వెల్లకిలా తిరిగిన మదన్ ఆమె చేసే పనులో క్షణం గమనించి అర్ధంకాక-

'ఏమిటోయ్ అది ' అన్నాడు తలకింద చేతులుంచుకుని ఆమెనే సూటిగా చూస్తూ

"... శ్చే ఏం లేదండి" తడబడింది సునీత

మనసులోని భావాలకి అక్షర రూపం ఇవ్వాలని ఆమె ప్రయత్నం కాని ఎప్పటికప్పుడు ఆదిలోనే హంసపాదు

ఆమె తడబాటు అతనిలో అనుమానాన్ని కలిగించింది

ఏమి లేనప్పుడు ఆ కంగారెందుకు'' అంటూ లేచి వచ్చి ఆమె వెనుక నిల్చున్నాడు

అప్రయత్నంగా ఆమె చేతిలోని పెన్ను జారి పేపర్పై పడింది తెల్లని పేపరు పై సిరామచ్చ క్షణక్షణం సునీత మనసులోని నిరాశలా పెరిగిపో సాగింది

కొంపతీసి కథగాని వ్రాస్తున్నావా' భయపడుతున్నట్టు మొహం పెట్టి అడిగాడు మదన్

సునీత మౌనంగా నేల చూపులు చూస్తుండి పోయింది

నీతా డియర్' ఏమిటీ పిచ్చితనం? హాయిగా లైఫ్ ఎంజాయ్ చెయ్యక ఏమిటీ పరాకు అయినా ఎందుకమ్మా మల్లెపూవు లాంటి తెల్లని పేపరులను ఖరాబు చెయ్యటం' కథలు రాయటం పకోడీలు చెయ్యట మంత తేలికనుకున్నావా' అందరికీ ఆ అదృష్టం దొరకదు పూర్వజన్మ సుకృతం ఉండాలి కళాకారిణిగా రాణించాలంటే' ఆమె తలపై వేళ్ళతో మృదువుగా రాస్తూ చెప్పాడు

సునీత ముఖంలో భావాలను గమనిస్తే అతనలా అనగలిగేవాడు కాదు

వాలిన ఆమె కనురెప్పలు నీటితో నిండి పోయాయి

బరువెక్కిన ఆమె హృదయంలోని ఆవేదన ఉప్పెనలా ముంచుకొచ్చింది

ఆ రాత్రి ఆమె కన్నీటికి దిండు ముద్దయింది

★ ★ ★ ★ ★

కొద్ది మార్పులు తప్ప ఇంచుమించుగా సునీత దినచర్య అలానే సాగిపోతోంది రోజులు గడిచి పోతున్నాయి ఎప్పటిలాగే వచ్చిన మార్పల్లా సునీతలోనే

ప్రొడక్షన్ నెంబర్ వన్ తయార్ ఆ పైన విశ్రాంతే కరువైంది పాప ఆటపాటల్లో రోజులు నిముషాల్లా దొర్లిపోతున్నాయి

పాపకి రెండేళ్ళు నిండాయి నెంబర్ టూ తయార్ ఫులుస్టాప్ పెట్టాలనుకున్న సునీత మాట ఎవరూ వినిపించు కోలేదు 'అబ్బాయి ఒక్కడే అయినా పర్వాలేదు అమ్మాయి లిద్దరు ఉండి తీరాలి ఒకరి కొకరు అండదండగా ఉంటారు అంటూ ఆమె మాటలు కొట్టిపారేశారు

మళ్ళీ రెండేళ్ళకి నెంబర్ త్రీ రంగప్రవేశం చెయ్యక తప్పలేదు అందరూ కోరుకున్నట్టు అమ్మాయే పుట్టింది

ఇద్దరు పాపలు ఒకబాబు వారికి పాలు, బిస్కట్లు, హాస్పిటల్ ఫీజులు, బట్టలు ఖర్చులు పెరిగిపోయాయి కాంతికి పెళ్ళిచేయటం, మనోజ్ చదువుకుంటానని పట్టుబడితే పోస్టు గ్రాడ్యుయేషన్‌కి పంపించారు మదన్‌మోహన్ జీతం కుటుంబం పెరిగేసరికి సరిపోవటంలేదు తండ్రికి వచ్చే పెన్షన్ కొద్దిపాటి ఆస్తి కాంతి పెళ్ళికి ఖర్చయిపోయింది

పిల్లలు కాన్వెంటులో చేరారు మనోజ్ చదువు పూర్తయింది. అతనికి పెళ్ళి చేశారు వాళ్ళ మామగారు ఉద్యోగం ఇప్పిస్తాననేసరికి వేరు కాపురంపెట్టి ఇల్లు వదిలాడు.

అతని చదువుకు చేసిన అప్పు మాత్రం మిగిలింది మదన్‌కి.

బరువు బాధ్యతలు రెట్టింపు అయ్యాయి పిల్లలు పెరగటం వారి చదువులు సక్రమంగా సాగేలా చూడటం ఊపిరి సలపనంత పనైంది సునీతకు

ఓ పక్క ఆర్థిక ఇబ్బందులు మానసికంగా కృంగదీస్తున్నాయి

మామగారు పోయారు. అత్తగారు పిల్లలందరి దగ్గరకీ తిరుగుతూ ఉంటుంది

కేలండర్‌లు చక చకా మారిపోయాయి పెద్దమ్మాయి సుధ ఇంటర్ ఫెయిల్ అయింది మధు పాలిటెక్నిక్‌లో చేరాడు లత ఫస్ట్ ఇంటర్‌లోకి వచ్చింది. సుధకు చదువుమీద ఆసక్తి లేదని గ్రహించి పెళ్ళి చేసేశారు అమ్మాయిని కాపురానికి పంపి గుండెల నిండుగా గాలిపీల్చుకుంది సునీత

ఇన్నేళ్ళ కాలంలో సునీత ఎన్నోసార్లు కథరాయాలని ప్రయత్నించి విఫలమయింది. అవకాశం దొరికినప్పుడు కాగితాలు ఖరాబు చెయ్యటం తప్ప మనసులోని భావాలకి సరైన భాష కుదిరేదికాదు మనస్సు స్పందించి రాయాలన్న తపన కలిగినప్పుడు అవకాశం చిక్కేదికాదు

ఇప్పుడు సునీత వయస్సు ముప్ఫైఐదు సంవత్సరాలు

వెంకటగిరి చీర చిన్నముడి చేతులనిండుగా ఎర్రని గాజులు. మెడలో నల్లపూసలు. నుదుట పెద్దబొట్టు వయసుకు తగ్గ అలంకరణతో

కోరిక తీరే వేళ

గులాబీల సౌకుమార్యం కరిగిపోయి కాస్త ఒళ్ళుచేసి ప్రౌఢలా ఉంది సునీత

మదన్‌కి ప్రమోషన్ రావటంతో జీతం పెరిగింది కుటుంబ పరిస్థితులు కాస్త మెరుగుపడ్డాయి.

సునీత కాస్త తీరుబడిగా ఉండటం గమనించి మనసులో పీఠంవేసిన కోరిక రెక్కలు విప్పుకుంది

ఎందుకోయ్ పేపర్లు ఖరాబు చేస్తావు ?'

"రచనలు చెయ్యటమంటే అనపకాయ అవపెట్టి వండటమనుకున్నావా! అదృష్టం ఉండాలోయ్ !" నీవల్లేం అవుతుంది కథరాయటం అన్నట్టు భర్త హాస్యానికిఅన్నా ఆ మాటలు పదేపదే చెవిలో హోరెత్తిస్తూ ఆమె మనసుని బాధించసాగాయి

తను వ్రాసిన కథ అచ్చయితే ఆయన చూసి ఆశ్చర్యపోయి పర్వాలేదు నువ్వూ కథలు రాయగలవు నేనూహించినట్టు సామాన్యురాలివి కాదు అని ప్రశంసించాలి

ఎలాగయితేనేం! అహోరాత్రులు ఆలోచనలతో శ్రమించి కథపూర్తి చేసింది సునీత

ఒకటికి నాలుగుసార్లు చదువుకుని తృప్తిగా నిట్టూర్చింది చక్కగా ఫెయిర్ చేసి కవరులో పెట్టి స్టాంపులంటించి అడ్రస్ వ్రాసింది

'కథ ప్రింట్ అయ్యేవరకూ భర్తకు తెలియకూడదు కదా!' అని కాలేజికి వెళుతున్న లతకిచ్చి పోస్ట్ చెయ్యమని చెప్పింది

రెండు నెలలు గడిచిపోయాయి సునీత కళ్ళు ఆరాటంతో నిరీక్షించేవి 'పోస్ట్' అన్న పిలుపు కోసం చెవులు నిక్క బొడుచుకుని ఆలకించేది

'ఉహూ' ఫలితం శూన్యం

ఆ రోజు–

సాయంత్రం వంట పనిలో ఉంది సునీత

'అమ్మా! అమ్మా!' పరుగున వచ్చింది సునీత

చేతిలో పుస్తకం చూపించి– అమ్మా ఇది చూడు అని లత అనటం వరకే వినిపించింది

ఆనంద ఉప్పొంగుతుండగా నిల్చునే శక్తిలేని దానిలా కూర్చుండిపోయింది

'జంటగులాబీలు' తనకథే మొదటి నుంచి చివరివరకూ ఏకాగ్రతతో ఆనందంతో తృప్తితీరా చదివింది

ఆవేశం తగ్గి ఆలోచన కలిగేసరికి పేరుకోసం ఆమె నేత్రద్వయం ఆరాటంతో అన్వేషించాయి 'ఎ లత' అన్న అక్షరాలు మసక మసకగా కనిపించాయి అది తను పంపిన వీక్లి పేరు కాదు

'కాలేజీ మేగజైను '

తలెత్తి కూతురివైపు చూసింది

చేతిలో మిఠాయి కాకెత్తుకుపోతే పసివాడు చూసే చూపులా దీనంగా ఉందామె మోము

అమ్మా అసలు ఏం జరిగిందంటే– మేగజైనుకి కథలు– కవితలు ఇవ్వాలనుకున్నవారు ఫలాన డేట్‌లోగా ఇవ్వమని నోటీస్ వచ్చింది

నేను కథ వ్రాయలేనని బెట్ కట్టారు మా ఫ్రెండ్స్, అప్పటికే ఓ చిన్న కథ వ్రాయించా అన్న ధీమాతో వ్రాస్తానని ప్రతిజ్ఞ చేశాను వారిని ఓడించటానికైనా కథ వ్రాయాలని ప్రయత్నించి విఫలమయ్యాను నువ్విచ్చిన కవరు పోస్ట్ చెయ్యటం మర్చిపోయాను నోట్స్‌లో పెట్టి

నా ఫ్రెండ్స్ కవరు తీయటం ఆలోచనలలో ఉన్న నేను గమనించలేదు సునీత ఎవరే! నువ్వు ఆ పేరుతో కథలు వ్రాస్తావా! అంటూ వాళ్ల చుట్టూ చేరి ఆరాగా అడగటంతో ఆ పరిస్థితి నుంచి తప్పించుకోవడానికి, నేనే సునీత పేరున పత్రికలకు కథలు పంపుతానని చెప్పాను వాళ్ల వదిలిపెడితే ఆ కవరు పోస్ట్ చేద్దామనుకున్నాను కానీ వాళ్ళు అంతటితో వదిలిపెట్టక లెక్చరర్ దగ్గరికి తీసుకువెళ్ళి ఇచ్చారు అంత కథ నడిచాక వెనుకంజ వెయ్యలేక కన్న తల్లివి అర్థం చేసుకుంటావన్న ఆశతో నీ కథను నా పేరుతో మేగజైనుకి ఇచ్చాను నన్ను క్షమించమ్మా!' తల్లి పాదాలపై చేతులుంచి కన్నీరు కార్చింది లత

సునీత కళ్ల నుంచి కారుతున్న కన్నీరు ఆమె గుండెల్లోని జ్వాలను చల్లార్చటానికన్నట్టు గుండెల మీదకి జారి ఇంకిపోతున్నాయి □

దర్జీపని నిజంగా - దర్జాపని ?



మీరూ నేర్వండి. వేలాది మందికి నేర్పితివి. నూతనముగా నేర్చుకొనువారికీ, నేర్చుకున్నవారికీ ఎంతో వుపయోగమైన నా పుస్తకాల్ అనేకులు నేర్చి లాభించిరి. ప్రజలు, పత్రికా ప్రశంసలు, ప్రభుత్వామోదన పొందినవి.

పూర్తి వివరాలకు వ్రాయండి :

జి. పున్నారావు చౌదరి (రచయిత)

మొవ్వ(రు)–522312, తెనాలి తాలూకా

నెలకు రు. 1500 సంపాదించండి

ఫొటోగ్రఫీ టీచరు రు 15, ఎలెక్ట్రికల్ గైడు రు. 15, టైలరింగు మరియు పెయింటింగు రు. 15, రేడియో ట్రాన్సిస్టర్ మెషిన్ గైడు రు 30, 300 కుటీర పరిశ్రమ గైడు రు 30. వివాహపు జీవితము 100 బొమ్మలతో రు 15, రతి విజయం రు. 15, 188 బొమ్మలతో మెడికల్ సెక్సు గైడు రు. 20, సచిత్ర కొక్కో శాస్త్రము రు. 20, పోస్టేజి రు 3/- అదనము

International Book Agency,
(A8) Choudharykhel,
P O Debai Dt. (Bulandsaher) U P

ఆంధ్రపత్రిక

దిన పత్రికలో

* మన సినిమాలు

* వింత యదార్థం

శీర్షికలు

చూస్తున్నారా ?